

2లో

## కార్పొరేషన్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 06 ఆదివారం సంపుటి : 28 సంచిక : 239


### తెల్లారక ముందే గ్రామాలపై పడ్డ


# బియ్యం ఏజెంట్లు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 05): రేషన్ బియ్యం కొనుగోలు చేసే ఏజెంట్లు గ్రామాలపై తమ పంజా విసిరారు. తెల్లవారిందో లేదో గ్రామాలపై పడి ప్రజలను నిద్ర లేపుతున్నారు. రేషన్ షాప్ నుండి బియ్యం ఇళ్లకు వచ్చేది ఆలస్యం ఏజెంట్లు వారి వారి ఇళ్ల వద్ద వాలిపోతున్నారు. కొందరు ప్రజలు ఆనందంతో తమబియ్యాన్ని విక్రయిస్తుండగా మరికొందరు తమకు తినడానికి లేవు మీకు ఎక్కడ తెచ్చి ఇవ్వాలి మీ గోల ఎక్కువైందని వాపోతున్నారు. మండలానికి చెందిన ఓ తెలుగుదేశం నాయకుడు మండల మొత్తం మీద రేషన్ బియ్యం కొనుగోలు చేయడం కొరకు ఏర్పాటు చేసుకొని వారికి కమిషన్ ఇచ్చి బియ్యం కొనుగోలు చేయించి వాటిని అక్రమ మార్గాల్లో అధిక రేట్లకు అమ్మేందుకు శ్రీకారం చుట్టాడు సంబంధిత అధికారులను పోలీస్ సిబ్బందిని పత్రిక విలేకరులను తన గుప్పిట్లో పెట్టుకుని వారికి నెల మామూలు ఇస్తూ ఈ దందాకు తెర తీశాడు. అధికార పార్టీకి చెందిన నాయకుడు ఈ ఘనకార్యానికి శ్రీకారం చుట్టడంతో పార్టీ అండదండలతోనే ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం అవినీతి అక్రమాలతో పాలన సాగిస్తుందని గోల చేసిన ఈ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నది ఏమిటి.

### శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే

## అన్నాకు ఆహ్వానం



అగ్ని న్యూస్,కంభం (అక్టోబర్ 05): ప్రతి ఏటా ఆశ్వయుజ మాసారంభం నుంచి ఘనంగా నిర్వహించే శరన్నవరాత్రి ( దసరా) ఉత్సవాలకు కంభం శ్రీ వాసవీ అమ్మవారి దేవస్థానం శోభాయమానంగా సిద్ధమైంది. ఈనేపథ్యంలో ఉత్సవంలో సకుటుంబ పరివారంగా పాల్గొనాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు సోమవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వై సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ను ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని స్వీకరించి,ఉత్సవాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారి సన్నిధి పూజల్లో పాల్గొననున్నట్లు వారికి అన్నా రాంబాబు తెలిపారు.

## ఎపి టూరిజం

## డెలివరీ కార్పొరేషన్ చైర్మన్ గా

## ప్రమాణస్వీకారం చేసిన నూకసాని



**- అభినందించిన మంత్రులు, ఎమ్మెల్యే లు**

(అగ్ని ప్రతినిధి,అమరావతి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ ని విజయవాడ లోని

2లో

## టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



2లో

## కార్పోరేషన్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 05): తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీ టూరిజం, 20 సూత్రాల కమిటీ, ఏ పి ఐ ఐ సి చైర్మన్లు గాపదవీ బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ, శివరామరాజు, లంకా దినకర్ బాబు లకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,వై. పాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష


మొదటి పేజి తరువాయి

(అగ్ని ప్రతినిధి,తిరుమల) స్థానిక పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ఇక్కడ ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారుకొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించ కూడదని,ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగ కూడదు ...ఏ విషయంలోనూ రాజీ పడొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.భవిష్యత్ నీటి అవసరాలకుతగ్గట్లు నీటి లభ్యత ఉండేలా ముందస్తు ప్రణాళిక చాలా అవసరం అని పేర్కొన్నారు. అటవీ ప్రాంత విస్తీర్ణం 72 నుంచి 80 శాతం పైగా పెంచాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## ఎపి టూరిజం డెలివరీ కార్పోరేషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన నూకసాని

మొదటి పేజి తరువాయి

వారి ఛాంబర్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ , ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , ఏలూరి సాంబశివరావు, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ కూటమి నేతలు పలువురు అభినందించారు. టూరిజం శాఖ ను అభివృద్ధి చేసి, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా కృషి చేయాలని మంత్రులు ఆకాంక్షించారు.










## కార్పోరేషన్ చైర్మన్ లను అభినందించిన వక్కలగడ్డ

(అగ్ని ప్రతినిధి, మంగళగిరి) ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ గా దామచర్ల సత్య ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం మంగళగిరి లోని రాయల్ కన్వెన్షన్ హాల్ జరిగింది. ఈ ప్రమాణస్వీకారం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున పాల్గొని సత్యను అభినందించారు. అనంతరం ఎపి టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎపి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ను కలిసి మార్కాపురం లో టీడీపీ పరిస్థితి వివరించారు. వక్కలగడ్డ వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్సై సైదు బాబు





అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 05) : పట్టణం లోని ట్రాఫిక్ సమస్యపై ఎస్ఐ సైదు బాబు ప్రత్యేక దృష్టి సారించారు. రహదారులపై ఆపిన వాహనాలకు చలనాలు విధించారు.దుఖాణాల వద్ద నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే వాహనాలు ఆపుకోవాలని ఎస్సై సూచించారు.ఇటీవల కొద్ది రోజులుగా పోలీసుల చేపడుతున్న చర్యల వలన ట్రాఫిక్ సమస్య కొంత మేర అదుపు లోకి వస్తుంది అని జనం భావిస్తున్నారు.

# ఆటో డ్రైవర్లు పోలీస్ తో సమానం

### - సీఐ సుబ్బారావు





అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 05):ఆటో డ్రైవర్లు పోలీస్ తో సమానమని సీఐ సుబ్బారావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఎస్ డి పి ఓ ఆధ్వర్యంలో శనివారం టి టి డి కల్యాణ మండపంలో మార్కాపురం పట్టణంలోని ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రహదారి భద్రతపై సి ఐ తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో సి ఐ మాట్లాడుతూ ఆటోల వలన ప్రజలకు, ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తకూడదని, అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రాత్రి వేళల్లో జరిగే నేరాల పట్ల సమాచారం ఇవ్వాలని సీఐ సుబ్బారావు కోరారు. అనంతరం ట్రాఫిక్ నియమాల పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణం లోని వివిధ స్టాండ్ లకు చెందిన సుమారు 170 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సి.వి.ఎల్.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 05): మండలంలోని వేములకోట గ్రామంలో కోమటికుంట సమీపంలో సి.వి.ఎల్.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ను మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాలకు డి ఎస్ పి కి ఆహ్వానం




అగ్నిన్యూస్,కంభం(అక్టోబర్5): మార్కాపురం సబ్ డివిజనల్ ఆఫీసర్ ను దసరా పండుగ సందర్భంగా అమ్మవారి గుడికి కుటుంబ సమేతంగా రమ్మని ఆనవాయితీగా కంభం పట్టణ ఆర్యవైశ్య సంఘం తరుపున ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగరాజు ని ఘనంగా సత్కరించారు.

## సబ్ కలెక్టర్, డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ కమిటీ




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 05): సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్,మార్కాపురం డిఎస్పి నాగరాజు ను మార్కాపురం బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూపని కాశయ్య, సెక్రటరీ యద్దనపూడి అనిల్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, విజయ వర్ధన్, చౌడేశ్వర రావు, తదితర న్యాయవాదులు కలిసి, అభినందనలు తెలిపారు.

## మారిటైమ్ బోర్డు ఛైర్మన్ సత్యను అభినందించిన శాసనాల



అగ్ని న్యూస్,మంగళగిరి (అక్టోబర్ 05): ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ గా దామచర్ల సత్య ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం మంగళగిరి లోని రాయల్ కన్వెన్షన్ హాల్ జరిగింది. ఈ ప్రమాణస్వీకారం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం పాల్గొని దామచర్ల సత్యను అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు పొందాలని వీర బ్రహ్మం ఆకాంక్షించారు.



## కే జి బి వి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమం

అగ్నిన్యూస్,బేస్తవారిపేట(అక్టోబర్5): మండలంలోని బేస్తవారిపేట లోని కే,జీ,బీ,వీ స్కూల్ విద్యార్థులకు సమగ్ర శిక్షణ టైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఫుడ్ ప్రాసెసింగ్ వృత్తి విద్య ఇంటర్ షిప్ కార్యక్రమం నిర్వహించారు. దసరా సెలవులలో విద్యార్థినిలకు ఈ కార్యక్రమంలో వృత్తి విద్యను నేర్పించడం జరుగుతుందనీ, శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఈ రంగంలో కెరియర్ ను వినియోగించు పోవాలని అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను పొందుతారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ సత్యవతి, ఉపాధ్యాయురాలుగా ఎం నాగరత్నం పాల్గొన్నారు.





అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నాటు సారా స్థావరాలపై మెరుపు దాడులు



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(అక్టోబర్ 5): మండలంలోని నల్లగుంట్ల అటవీ ప్రాంతంలోనాటుసార స్థావరాలపై దోర్నాల ఎస్సై వి మహేష్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో నాటుసార తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 100 లీటర్ల నాటు సారా ఊటను, నాటుసారా తయారీకి ఉపయోగించే పరికరాలను ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై వి మహేష్ మాట్లాడుతూజిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించడం జరిగిందని కనుక ఎవరైనా నాటుసారా తయారుచేసిన అమ్మిన వారిపై కఠినమైన చర్యలుతీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బందిపాల్గొన్నారు.

# నూకసాని బాలాజీ కి శుభాకాంక్షలు తెలిపిన బి సి సంఘం నాయకులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 05): విజయవాడలో ఆటోనగర్ టి డి పి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా డాక్టర్ నూకసాని బాలాజీ ప్రమాణ స్వీకారానికి బి సి సంఘం నాయకులు హాజరై ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతుల వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం యువజన సంఘం నాయకులు బట్టపోతుల పెద్ద లక్ష్మయ్య, అధికార ప్రతినిధి శిఖరం సుబ్బారావు, బీసీ నాయకులు బట్ట పోతుల రాజు, తాడి సాయి గోపి లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూకసాని బాలాజీని అభినందించిన గుమ్మ గంగరాజు



అగ్నిన్యూస్,అమరావతి(అక్టోబర్5):రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన నూకసాని బాలాజీని విజయవాడ లోని వారి ఛాంబర్ లో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ మరియు నెల్లూరు గ్రామీణ అబ్జర్వర్ గుమ్మ గంగరాజు మరియు గుమ్మా గంగరాజు, ఐటిడిపి జిల్లా నాయకులు నక్కా శ్రీను, తోకల ఎల్లయ్య, నరాల వెంకట నారాయణ, మూడమంచు కొండ గురవయ్య, పాపిరెడ్డి, కోనంగి పాలంకయ్య, మరియు మండల నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన బీసీ వర్గానికి చెందిన నూకసాని బాలాజీ నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా వాసి అయిన నూకసాని బాలాజీ మరెన్నో పదవులు అధిరోహించాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# మూడమంచు మల్లికార్జున రావుకు అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డు




అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (అక్టోబర్ 05): దోర్నాల లోని శ్రీ హర్ష ఇండియన్ హైస్కూల్ డైరెక్టర్ మూడమంచు మల్లికార్జున రావు, అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.ఇంటర్నేషనల్ టీచర్స్ డే సందర్భంగా అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకొని ఈ నెల 20 న నాగార్జున యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS

తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW
DEVELOPERS

సిరి
క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు



60 ఎకరాల
విస్తీర్ణంలో

కేవలం
746/- కే
గజం

సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)